ఆదిదేవుడై అందరిపాలిటి -కీ దేవుడై వచ్చెనితడు

కోరిన పరమయోగుల చిత్తములలోన యేరీతినుండెనో యీతడు

చేరవచ్చిన యాశ్రితులనెల్ల బ్రోవ యీరీతి నున్న వాడితడు

కుటిల దానవుల కోటానుకోట్ల యెటువలె ద్రుంచెనో యీతడు

ఘటియించి యిటువంటి కారుణ్యరూపుడై యిటువలె నున్నవాడీతడు

తక్కక బ్రహ్మాండతతులెల్ల మోచి తా నెక్కడ నుండెనో యీతడు

దిక్కుల వెలసిన తిరువేంకటేశుడై యిక్కడ నున్నవాడీతడు

www.telugulyrics.org



Contributed By: Somayajulu Sistla